## సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలి

**- కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్, జూలై 15 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో ఆర్టీసీ, విద్య, డీఆర్‌డీవో, ఆరోగ్య, పంచాయతీ, వ్యవసాయ, పౌరసరఫరా, అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ శాఖల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్టీసీలో ప్రయాణికుల సౌకర్యాలు, బస్సు డిపోల్లో శుభ్రత, ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతమంది మహిళలకు లబ్ధి చేకూరిందో తెలుసుకున్నారు. మహిళా స్వయం సహాయక గ్రూపులకు అందించే కార్యక్రమాల గురించి డీఆర్డీవో అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యాశాఖపై మాట్లాడుతూ జిల్లాలో పాఠశాల పున: ప్రారంభం తర్వాత విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ వివరాలు తెలుసుకున్నారు. డెంగీ, మలేరియా వ్యాపించకుండా తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. పచ్చదనం, పరిశుభ్రత, తాగునీరు గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నాటే మొక్కల లక్ష్యాలను అటవీ అధికారులతోఅడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో శ్రీనివాసరావు, డీఈవో రాధాకిషన్, డీఏవో గోవింద్, డీఎస్‌వో బ్రహ్మారావు, అటవీ అధికారి రవికుమార్, డీపీవో యాదయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వం దిగొచ్చేదాకా విరమించేది లేదు



నర్సాపూర్ చౌరస్తాలో రిలే నిరాహారదీక్ష చేస్తున్న రైతులు

నర్సాపూర్, జూలై 15: ప్రభుత్వం దిగొచ్చి తమ డిమాండ్లను నెరవేర్చేదాకా దీక్ష విరమించేది లేదని రైతులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కొండపోచమ్మ సాగర్ నుంచి సంగారెడ్డి వరకు నిర్మించే కెనాల్ కోసం భూములు కోల్పోతున్న రైతులు నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన రిలే నిరాహరదీక్ష నాల్గో రోజుకు చేరింది. రైతులు మాట్లాడుతూ ఆర్‌ఆర్‌ఆర్ పరిధిలోని ప్రాంతాలను సెమీ అర్బన్‌గా డెవలప్ చేస్తామని ముఖ్యమంత్రి అన్నట్లే తమ ప్రాంతం కూడా ఆ పరిధిలో ఉన్నందున కొండ పోచమ్మ కెనాల్‌ను నిలిపివేసి సెమీ అర్బన్‌గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భూమికి భూమి ఇవ్వాలని లేదా ఎకరానికి రూ.60 లక్షలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రైతులు అంజాగౌడ్, రామకృష్ణ, రాజమౌళి, సాయిరాంగౌడ్, శ్రీశైలం యాదవ్, హన్మంతుగౌడ్, సురేశ్‌గౌడ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీవీఆర్‌ఐటీలో అంతర్జాతీయ వర్క్‌షాప్



కార్యక్రమంలో పాల్గొన్న సాగా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ యుకియో నగానో

నర్సాపూర్, జూలై 15: నర్సాపూర్ శివారులోని బీవీఆర్‌ఐటీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారంభించారు. వర్క్‌షాప్ ఈ నెల 27వ తేదీ వరకు డీఎన్ఎ సీక్వెన్సింగ్ అనాలసిస్ అనే అంశంపై నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్ ప్రారంభోత్సవానికి జపాన్‌లోని సాగా (ఎస్ఏజీఏ) విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ యుకియో నగానో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్వవిద్యాలయం మధ్య పరిశోధన సహకారం, పరిశోధన ప్రాజెక్టులు, భారత్, జపాన్ మధ్య డీఎన్ఏ సీక్వెన్సింగ్ అనాలసిస్‌పై నిధుల పరిశోధన అవకాశాలపై ఆయన ప్రసంగించారు. విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వారు కళాశాలలో పరిశోధన, పర్యావరణ వ్యవస్థను స్థాపించడంలో, అంతర్జాతీయ, జాతీయ పరిశోధనలు అందించడంలో మేనేజ్‌మెంట్ ముందుంటుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజయ్ దూబే, వైస్ ప్రిన్సిపాల్ ఏ రమేశ్, మేనేజర్లు బాపిరాజు, అశోక్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆలయానికి ఆరు గుంటల భూమి దానం



దాతలకు సన్మానం చేసిన గ్రామస్తులు


రేగోడ్, జూలై 15: గంగమ్మ, పెద్దమ్మ తల్లి ఆలయాలు నిర్మించేందుకు ఆరు గుంటల భూమిని కులకర్ణి కుటుంబ సభ్యులు దానంగా ఇచ్చారు. రేగోడ్ గ్రామానికి చెందిన కులకర్ణి కుటుంబీకులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ శ్యామ్‌రావు కులకర్ణి, మాజీ డైరెక్టర్ నాగేందర్ కులకర్ణి గ్రామస్తుల కోరిక మేరకు తమ భూమిని దానం చేశారు. మౌలాలి దర్గాకు మరో రెండు గుంటలు దానం చేసినట్లు దాతలు తెలిపారు. ముదిరాజ్ సంఘం సభ్యులు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రాధాకిషన్, మాజీ ఎంపీటీసీ అనితా రామాగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాధాకిషన్, సుభాష్ రాచోటి, శంకర్, ప్రభాకర్, రాములు తదితరులు ఉన్నారు.

## కస్తూర్బా రికార్డులు తారుమారుకు యత్నం

టేక్మాల్, జూలై 15: మండలంలోని కస్తూర్బా పాఠశాలలోని రికార్డులను బయటి వ్యక్తులు తీసుకెళ్లి, సోమవారం తిరిగి పాఠశాలలో అప్పజెప్పే యత్నం చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. టేక్మాల్‌లోని కస్తూర్బా పాఠశాలలో ఆడిట్ ఉందంటూ ప్రత్యేకాధికారి శుక్రవారం రికార్డులను పాఠశాల సిబ్బందితో తన వద్దకు తెప్పించుకున్నది. సోమవారం తిరిగి వేరే వ్యక్తులతో పాఠశాలలో అప్పజెప్పారు. దీంతో వారిని ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరుచుకున్న మరుసటి తేదీ నుంచి ప్రత్యేక అధికారి మెడికల్ లీవ్‌లో ఉండగా పాఠశాల బాధ్యతలు వేరే అధికారికి అప్పగించాలి. కానీ అధికారాలు అప్పగించకుండా తను ఇంకా విధుల్లో కొనసాగుతున్నట్లు సిబ్బందితో రికార్డులు తన వద్దకే తెప్పించుకొని సరిదిద్దాల్సిన, చూడాల్సిన అవసరం ఎందుకనడంతో పలు అనుమానాలకు తావిస్తున్నది. దీంతో రికార్డుల విషయంలో ఇలా ఉంటే విధుల నిర్వహణ ఏవిధంగా ఉంటుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆడిట్ నిమిత్తం రికార్డులను సరి చూడాల్సిన సిబ్బంది ప్రత్యేక అధికారి సెలవులో ఉన్నప్పటికీ సిబ్బంది లేకుండా తన వద్దకే రికార్డులు తీసుకెళ్లి చూడాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నిజాంపేట, జూలై 15: మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన బాజ లావణ్య అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటేసేందుకు స్కూటీపై వస్తూ తూప్రాన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఈ మేరకు సోమవారం బాధిత కుటుంబీకులను మైనంపల్లి వాణి పరామర్శించారు. మృతురాలికి ఇద్దరు చిన్నారులు ఉన్నారు. వారి పేరిట ఎంఎస్ఎస్‌వో ట్రస్టు ద్వారా రూ.లక్షను ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఆ పత్రాలు అందజేశారు.



## రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

మెదక్, జూలై 15 (నమస్తే తెలంగాణ): హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఫౌండేషన్ డే సందర్భంగా మెదక్ శివారులోని పిల్లికోటాల్ వద్ద మణిదుర్గ ఫిల్లింగ్ స్టేషన్‌లో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరానికి స్పందన లభించిందని డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. డాక్టర్ పీఎస్ భృహత్, ఆర్ఎం బలరాం ఉన్నారు.

# నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు




నర్సాపూర్‌లో బీఆర్‌ఎస్వీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు



మెదక్ మున్సిపాలిటీ: బీఆర్‌ఎస్వీ జిల్లా నాయకుడు నవీన్ అదుపులోకి తీసుకున్న పోలీసులు



చిన్నశంకరంపేట: మాట్లాడుతున్న బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రాజు

నర్సాపూర్, జూలై 15: నిర్బంధాలతో నిరుద్యోగుల ఉద్యమాలను ఆపలేరని బీఆర్‌ఎస్వీ నాయకులు అజార్, శ్రీకాంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ముట్టడికి నిరుద్యోగులు పిలుపునివ్వడంతో బీఆర్‌ఎస్వీ నాయకులైన అజార్, శ్రీకాంత్‌ను నర్సాపూర్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఏటా 2 లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలండర్ విడుదల, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, గ్రూప్ 2, 3 పోస్టుల పెంపు, పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థి నాయకులను ఎక్కడికక్కడా అరెస్ట్ చేయడం సమంజసం కాదన్నారు.

**పోలీసుల అదుపులో టీఆర్ఎస్వీ నాయకులు**

మెదక్ మున్సిపాలిటీ, జూలై 15: డీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని, పోస్టుల సంఖ్య పెంచాలని అభ్యర్థులు, విద్యార్థి సంఘాలు సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చాయి. దీంతో సోమవారం మెదక్‌లో టీఆర్ఎస్వీ నాయకులు నవీన్, దత్తు, కిరణ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సాయంత్రం వదిలి పెట్టారు.

**ఎన్నికల హామీలు అమలుచేయాలి**

చిన్నశంకరంపేట, జూలై 15: ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు డిమాండ్ చేశారు. సోమవారం బీఆర్ఎస్వీ నాయకులు నాగరాజు, నరేశ్, గోపాల్‌ను ముందస్తు అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు.

# కబ్జా కోరల్లో సూరమ్మ కుంట

- రికార్డుల్లో 8.17 ఎకరాలు
- ఉన్నది సుమారు మూడెకరాలే ?





సూరమ్మ కుంట కట్టను తొలిగించి ఫెన్సింగ్ వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు

తూప్రాన్, జూలై 15: తూప్రాన్ మండలంలోని చెరువులు, కుంటలు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయి. కొందరు నాయకులు, రియల్టర్లు చెరువులు, కుంటల శిఖం భూములను దర్జాగా చెరబడుతున్నారు. ఇది తెలిసినా సంబంధిత అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఉమ్మడి తూప్రాన్ మండలంలో చాలా వరకు కుంటలు కబ్జాలకు గురై, కనుమరుగైపోయాయి. తాజాగా యావాపూర్ శివారులోని సూరమ్మ కుంట (కుమ్మరి కుంట)ను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. యావాపూర్ శివారులోని రైల్వే లైనుకు సమీపంలో ఫామ్ ల్యాండ్ పేరిట కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్ ఏర్పాటుచేశారు. ఆ వెంచర్‌కు ఆనుకుని సర్వే నెంబర్ 195లో ఉన్న 8.17 ఎకరాల సూరమ్మ కుంట శిఖం భూమిపై వారి కన్నుపడింది. దీంతో కొన్నిరోజుల క్రితం కుంట కట్టను కొద్ది మేర తొలిగించారు. ఇది గమనించి, ఆగ్రహించిన యావాపూర్ గ్రామస్తులు కబ్జాను అడ్డుకోవడంతో, తిరిగి కుంట కట్టను యథావిధిగా నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు వెనుదిరిగారు. ఈ నెల 12న అర్ధ రాత్రి కుంట కట్టను అక్రమంగా తొలిగించి, ఫెన్సింగ్ వేశారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు సూరమ్మ కుంట శిఖం భూమిని ఆక్రమించి వేసిన ఫెన్సింగ్‌ను వెంటనే తొలిగించి, కట్టను యథావిధిగా నిర్మించి ఇవ్వాలని లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

**పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం: శ్రీకాంత్, ఇరిగేషన్ డీఈ**

ఈ విషయంలో తూప్రాన్ డీఈ శ్రీకాంత్‌ను ఫోన్‌లో వివరణ కోరగా కొన్నిరోజుల క్రితం కుంట కట్టను ధ్వంసం చేసిన విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. కట్టను ధ్వంసం చేసిన రియల్టర్లు తిరిగి యథావిధిగా నిర్మిస్తామని గ్రామస్తుల సమక్షంలో హామీ ఇవ్వడంతో వాళ్లకు కొంత సమయం ఇచ్చామన్నారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

**కుమ్మరి కుంటనే మా జీవనాధారం**



కుమ్మరి కుంట (సూరమ్మ కుంట)నే మా జీవనాధారం. ఈ కుంట నుంచే మట్టి తవ్వి కుండలు చేసుకుని బతికే వాళ్లం. హైదరాబాద్, తూప్రాన్‌కు సంబంధించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు కుంటను క్రమంగా కబ్జా చేస్తూ రాత్రికి రాత్రే పలకలు వేశారు. కబ్జాను అడ్డుకోవాలని ఇరిగేషన్ అధికారులను కోరుతున్నాం. ఇదే విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం.

**- కుమ్మరి నాగరాజు, యావాపూర్, తూప్రాన్ మండలం**

# 34 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

- వన మహోత్సవంలో ప్రజలు భాగస్వాములు కావాలి
- ఇంటింటికీ పంపిణీ చేయాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్
- మొక్కలు నాటి సంరక్షించాలి
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి



మొక్క నాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్, అధికారులు



పెద్దశంకరంపేటలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

మెదక్, జూలై 15 (నమస్తే తెలంగాణ): వన మహోత్సవంలో జిల్లా ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 34 లక్షల మొక్కలు నాటేలా లక్ష్యాన్ని పెట్టుకున్నామన్నారు. అందులో 15 లక్షల మొక్కలు నాటారని, మిగిలినవి నాటే కార్యక్రమం కొనసాగుతున్నదన్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా, ఇరిగేషన్ స్థలాల్లో, చెరువులు, నదులు, అటవీ భూముల్లో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. చెట్లు నాటడమే కాకుండా, వాటిని రక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా అటవీ అధికారి రవికుమార్, డీఆర్‌డీఏ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దశంకరంపేటలో..**

పెద్దశంకరంపేట/ అల్లాదుర్గం, జూలై 15: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి, సంరక్షించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉన్నీసా, తహసీల్దార్ గ్రేసీబాయి, ఎస్సై శంకర్, మాజీ ఎంపీపీ రాజు యాదవ్, నారాయణగౌడ్, మధు, సంగమేశ్వర్, సత్యనారాయణ, పెరుమాళ్ గౌడ్, సాయిరెడ్డి, అంజిరెడ్డి, సంగయ్య, సంతోష్, గోవింద్‌రావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


**మొక్కల సంరక్షణ అందరి బాధ్యత**

శివ్వంపేట, జూలై 15: చిన్నగొట్టిముక్ల జడ్పీహెచ్ఎస్‌లో వన మహోత్సవంలో భాగంగా ఎంపీడీవో నాగేశ్వర్‌తో మండల ప్రత్యేక అధికారి నర్సయ్య కలిసి మొక్కలు నాటారు. ఎంపీవో తిరుపతిరెడ్డి, ఏపీవో అనిల్, హెచ్ఎం ఇందుమతి ఉన్నారు.

**వెల్దుర్తిలో..**

వెల్దుర్తి, జూలై 15: మాసాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్ఐ ధనసింగ్, తహసీల్దార్ జ్ఞానజ్యోతి, ఉపాధ్యాయులతో కలిసి వన మహోత్సంతో భాగంగా మొక్కలు నాటారు.


# అధికారులు జవాబుదారులుగా పని చేయాలి



మెదక్‌లో నిర్వహించిన ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



మెదక్ అర్బన్: అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ మహేందర్



రామాయంపేట: ప్రజావాణిలో రేషన్ దుకాణం కోసం దరఖాస్తు అందజేస్తున్న కాలనీ వాసులు

- మెదక్ ప్రజావాణిలో 144 దరఖాస్తులు
- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్, జూలై 15 (నమస్తే తెలంగాణ): అధికారులు జవాబుదారులుగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి సంబంధిత అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఏయే శాఖల వద్ద ఎన్ని ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయో తెలుపాలన్నారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు ధరణి-43, పెన్షన్స్-12, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం 18, ఇతర దరఖాస్తులు 71 మొత్తం 144 దరఖాస్తులు వచ్చాయన్నారు. త్వరితగతిన పరిష్కారయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

**సమస్యలను సత్వరమే పరిష్కరించాలి**

**- అదనపు ఎస్పీ మహేందర్**

మెదక్ అర్బన్, జూలై 15: సమస్యలు సత్వరమే పరిష్కరించాలని అదనపు ఎస్పీ మహేందర్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం పోలీస్ జిల్లా ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. జిల్లా నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. టేక్మాల్ మండలం పాల్వంచ గ్రామానికి చెందిన పులి మల్లేశం తన సొంత భూమి సర్వే నెంబర్ 235/అ గల దానిలో పత్తి చేను వేశాడు. అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఎడ్ల గుంటుకతో పత్తి చేనును గురువారం దున్నేసినారన్నారు. ఇదేమని అడిగితే బెదిరిస్తున్నారన్నారు. పత్తి చేను ధ్వంసం కావడంతో రూ.లక్ష నష్టం జరిగిందని, బెదిరించిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. చట్టప్రకారం ఫిర్యాదికి తగిన న్యాయం చేయమని అల్లాదుర్గం సీఐకి సూచనలు చేశారు. మెదక్‌కు చెందిన మ్యాదరి రమ యాదగిరి గడ్డపారతో తన ఇంటి తలుపులు, టీవీని మంగళవారం పగలగొట్టాడని, అడిగితే తనపై దాడికి వస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని, న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదికి న్యాయం చేయమని మెదక్ సీఐకి సూచించారు.

**ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి**

చిలిపిచెడ్, జూలై 15: చిలిపిచెడ్‌లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఎంపీడీవో ఆనంద్ విలేకరు సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంను మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

**రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి**

రామాయంపేట, జూలై 15: రామాయంపేటలోని ఎస్సీ కాలనీలో వెంటనే రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్ రజినీ కుమారికి దరఖాస్తు చేసుకున్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బైరం కుమార్, శంకర్, భాస్కర్, శంకరయ్య ఉన్నారు.

**సమస్యల పరిష్కారానికి కృషి**

నర్సాపూర్, జూలై 15: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం నర్సాపూర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా 8 ఫిర్యాదులు స్వీకరించారు. ఆర్డీవో కార్యాలయంలో 4, కౌడిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో 1, శివంపేట్ తహసీల్దార్ కార్యాలయంలో 3 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించి తగు న్యాయం జరిగేలా చూస్తానని ఆర్డీవో వెల్లడించారు.

## రెండు బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

కౌడిపల్లి, జూలై 15: రెండు బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని రాయిపూర్ వద్ద సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కౌడిపల్లికి చెందిన మట్ట బుచ్చిరెడ్డి కంచన్‌పల్లిలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం నర్సాపూర్‌లో టీచర్ల మీటింగ్‌కు వెళ్లి వస్తున్నాడు. కౌడిపల్లి నుంచి వెంకట్రావ్‌పేటకు బైక్‌పై అతివేగంగా వెళ్తున్న నాగసాన్‌పల్లికి చెందిన కుమ్మరి ప్రభాకర్ రాయిలాపూర్ వద్ద ఎదురెదురుగా ఢీకొన్నారు. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ఇద్దరిని చికిత్స నిమిత్తం స్థానికులు దవాఖానకు తరలించారు.

## ఎంపీని కలిసిన చేగుంట నాయకులు

చేగుంట, జూలై 15: మెదక్ ఎంపీ రఘునందన్ రావును చేగుంట మండల నాయకులు సోమవారం కలిసి పలు సమస్యలు వివరించారు. ఎంపీని కలిసిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు చింతాల భూపాల్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి ఎల్లారెడ్డి, పోలంపల్లి శేఖర్‌గౌడ్, రతన్‌లాల్, సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్, రఘు ఉన్నారు.



## కాలేజీ వేళల్లో బస్సు నడిపించాలి

చిలిపిచెడ్, జూలై 15: పాఠశాల, కాలేజీ సమయాల్లో బస్సు నడిపించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. సోమవారం చిలిపిచెడ్ మండలంలోని గౌతాపూర్, గన్న తండా, టోప్యి తండా, గూజిరి తండాల గ్రామాలకు చెందిన విద్యార్థులు నిరసన తెలిపారు. గౌతాపూర్‌లో పదో తరగతి పూర్తి చేసుకుని కాలేజీ చదువులకు చిలిపిచెడ్‌లో కాలేజీ లేకపోవడంతో సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం జోగిపేటలో ప్రైవేటు కాలేజీకి వెళ్లాలి. గౌతాపూర్, గిరిజన తండాల నుంచి ప్రధాన రోడ్డు చౌరస్తాకు వెళ్లాలంటే 5కిలో మీటర్ల దూరం ఉంటుంది. నర్సాపూర్- జోగిపేట ప్రధాన రోడ్డుకు వెళ్తే కాలేజీ, పాఠశాల సమయానికి రోజూ పడిగాపులు కాస్తున్నామన్నారు. సమయానికి బస్సు అందడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా బస్సు సమయానికి నడిపించాలని విద్యార్థులు ఆర్టీసీ అధికారులను కోరారు.

## బాల్య వివాహాలపై అవగాహన

చిలిపిచెడ్, జూలై 15: మండలంలో బాల్య వివాహాలు, శిశు విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా శక్తి జెండర్ స్పెషలిస్ట్‌లు నాగమణి, కవిత సూచించారు. సోమవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏపీఎం ప్రేమలత అధ్యక్షతన వీవోఏలు, సీసీల సమీక్షసమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలన, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్, సఖి సర్వీసెస్, చైల్డ్ లైన్ సర్వీసెస్, పోక్సో యాక్ట్ , బేటీ బచావో బేటీ పడావో పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీసీలు వరలక్ష్మి, వెంకటలక్ష్మి, పురోషోత్తం, వీవోలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



చేగుంట, జూలై 15: చేగుంటకు చెందిన గోల్కొండ చక్రపాణి(57) గుండెపోటుతో మృతి చెందాడు. అతడి దహన సంస్కారాల కోసం బాధిత కుటుంబానికి వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ పరంజ్యోతి రూ.5వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందించారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE AT : MEDAK
O.S.No. 11 of 2023
Between:
A. Madhavi @ Buddula Anitha ...Plaintiff
And
Buddula Mahender Reddy and others ...Defendants
PUBLIC NOTICE
To
Def. No. 3
Mrs. Buddula Laxmi, W/o. Late Buddula Ranga Reddy, Aged 75 years, Occ: Housewife, R/o. H.No. 2-69, Tuniki Bolarum Village, Mulugu Mandal, Siddipet District.
Def. No. 4
Mrs. Buddula Pushpa, W/o. Late Raji Reddy, Aged 50 years, Occ: Housewife, R/o. H.No. 2-69, Tuniki Bolarum Village, Mulugu Mandal, Siddipet District.
Def. No. 14
Jakkedi Venkat Reddy, S/o. Pedda Narayan Reddy, Aged About 66 Years, Occ: Agriculture R/o. H.No. 3-8/1, Kucharam Village, Manoharabad Mandal, Medak District.
Def. No.17
Jaidev Fabrics Pvt. Ltd., Rep. by its Managing Director. Aged 55 years, Occ: Business, R/o. 5-4-25, 3rd Floor, Flat No. 301, Suman Enclave, Premavathipet, Rajendra Nagar, Hyderabad-500 030.
Def. No. 25
M/s. Myland Avenue Pvt. Ltd., Rep. by its Managing Director, Umakanth, S/o. Sambasiva Rao, Aged about 30 years, Occ: Business, R/o. Flat No. 102, Sriharsha Residency, Mothi Nagar, Hyderabad.
Def. No. 26
Adi Venkata Satyavardhan Reddy, S/o. Govardhan Reddy, Aged Major, Occ: Agriculture, R/o. Kucharam Village, Manoharabad Mandal, Medak District.
Def. No. 27
Anthi Reddy Gari Muralidhar Reddy, S/o. Krishna Reddy, Aged Major, Occ: Agriculture, R/o. Kucharam Village, Manoharabad Mandal, Medak District.
Def. No. 28
B Ravinder Reddy, S/o. Chandra Reddy, Aged Major, Occ: Agriculture, R/o. Kucharam Village, Manoharabad Mandal, Medak District.
Def. No. 29
Chatla Radha Bai, W/o. Poshetti, Aged Major, Occ: Household, R/o. Kucharam Village, Manoharabad Mandal, Medak District.
Def. No. 31
Patel Rekha Kiran, D/o. Srinivas Reddy, Aged Major, Occ: Household, R/o. Kucharam Village, Manoharabad Mandal, Medak District.
Please take notice that the plaintiff above named has filed O.S.No. 11/2023 against you for partition. The case stands posted to 13-08-2024 for your appearance and written statement. If you fail to appear, the matter will be decided ex-parte on the material available on record.
(By the order of the Hon'ble Court)
Sd/- C.M.R. VELU
Advocate for the plaintiff
#102, Shyam Chabras Vihar,
Opp. Methodist Church,
Sarojini Devi Road,
Secunderabad-500 003.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WATER PROOFING
★ Roof & Wall Crack Filling, Water Proofing Coatings, New & Old Bhathrooms Leakages, Water Tank & Sump Leakages, Rain Coat & Pest Control, Slab & Beems Injection Work, 10 years Waranty. Call: 9010425273, 8121425273.
NT-326124
PLOT FOR SALE
★ గజ్వేల్ టౌన్ మెయిన్ రోడ్, SBI దగ్గర 161 చ.గ. ఇంటి స్థలం అమ్మబడును. వివరాలకు సంప్ర: 8143366630 / 9989554915.
NT-325881
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.